# తొలి వెలుగు

గురువారం,
29 జులై 2021

www.tolivelugu.com

హైదరాబాద్ | తెలుగు డిజిటల్ న్యూస్‌పేపర్ (కాంప్లిమెంటరీ కాపీ)


## వైరల్ న్యూస్..

ఎనకటికి MLA గెలిస్తే
అభివృద్ధి జరిగేది,, కానీ
ఇప్పుడు MLA
రాజీనామా చేస్తే
అభివృద్ధి
జరుగుతుంది,,
కలికాలం,, 🤦 *_

అందుకు నిదర్శనం హుజురాబాద్

## ట్వీట్‌తో.. మారిన స్టూడెంట్స్ రూట్




**న్యూఢిల్లీ, తొలి వెలుగు**
టీమిండియా కెప్టెన్ కోహ్లీ ట్వీట్ ఒకటి సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో నిలిచింది. అందులో భారత్‌తరఫున ఒలింపిక్స్ వెళ్లిన వారిలో పదిశాతం మంది లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీకి చెందిన వారే అని ఉంది. కొందరైతే.. కోహ్లీ ట్వీట్‌తో.. తమ ఐఐటీ ఆకాంక్షలను వదులుకుని.. ఎల్పీయూలో అడ్మిషన్స్‌కు వెళ్తామని కామెంట్స్ పెడుతున్నారు.

https://tolivelugu.com/ - వివరాలు వెబ్‌సైట్‌లో..

---

## ఈటల చిన్నోడే..

# కానీ?

సారుకు పెద్దపనే పెట్టాడు
ఫాంహౌజ్ దాటించాడు
సహపంక్తి భోజనాలు చేయించాడు
వేల కోట్ల పథకాలు కమిట్ చేయించాడు



- వివరాలు వెబ్‌సైట్‌లో..
https://tolivelugu.com/

## బీసీ మంత్రం?

సారు దృష్టి బీసీలపై!
శాంతింపచేసే యత్నాలు
బీసీ కమిషన్ నియామకం!
హుజూరాబాద్ కోసం ఏమైనా!

- వివరాలు వెబ్‌సైట్‌లో..
https://tolivelugu.com/

# ఢిల్లీతో టచ్‌లో?

## సారు.. కారు.. వారితో కలిసిపోయారు?

- సారు కేంద్రంతో కాంప్రమైజ్..!
- ఫ్రంట్ హడావుడి ఏమైంది?
- ఓ వైపు దీదీ హాల్ చల్
- కేసీఆర్ మౌనం వెనుక కారణం..!
- అవసరమైతే ప్రధాని అన్నారు కదా..!
- మాకు మీరు.. మీకు మేము..?
- సైలెంట్ గా దోస్తానా.. నిజమేనా..!





**హైదరాబాద్ ప్రతినిధి, జులై 28(తొలి వెలుగు):**

తెలంగాణ సీఎం కేసీఆర్ కేంద్రానికి టచ్ లో ఉన్నాడా..? ఆనాడు ఫ్రంట్ అంటూ హడావుడి చేసి.. ఇప్పుడు ఎందుకు సైలెంట్ అయ్యాడు. జీహెచ్ఎంసీ ఎన్నికలప్పుడు యుద్ధంఅనిరెచ్చిపోయి.. ఇప్పుడా ఊసే లేదు.. దానికి గల కారణాలేంటి..? ఇలాంటి ఎన్నో ప్రశ్నల మధ్య అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మోడీ వ్యతిరేక శక్తులను ఒకే వేదిక మీదకు తెచ్చేందుకు బెంగాల్ సీఎం మమత ప్రయత్నాలు మొదలు పెట్టారు. అందుకు ఢిల్లీలో మూడు రోజుల పాటు మకాం వేసి సోనియా గాంధీతో పాటు మరి కొంతమంది నాయకులతో భేటీ అయ్యే అవకాశం కనిపిస్తోంది. ఇంకోవైపు రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ కూడా కేంద్రంలో బీజేపీని గద్దె దింపేందుకు ప్రయత్నాలుప్రారంభించాడు. బీజేపీయేతర శక్తులను ఐక్యం చేసే పనిలో ఉన్నాడు. అటు ఎన్సీపీ అధ్యక్షుడు శరత్ పవార్‌ను, ఇటు రాహుల్ గాంధీని కలిశాడు. ఈ పరిణామాలు ఇలా ఉంటే వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా చాలా రోజుల నుంచి రైతులు ఆందోళనలు కొనసాగిస్తున్నారు. తాజాగా పెగాసస్ వివాదంపై ఉభయ సభలు దద్దరిల్లుతున్నాయి. మోడీ పాలనపై రోజురోజుకీ వ్యతిరేకత పెరుగుతోందని విమర్శిస్తున్నాయి ప్రతిపక్షాలు. ఈ నేపథ్యంలో దేశంలో జరుగుతున్న పరిణామాలపై కేసీఆర్ నోరు మెదపడం లేదు. ఆయన మౌనం వెనుక దాగి ఉన్న ఆంతర్యం ఏంటి అనే చర్చకు తెరలేచింది.

- వివరాలు వెబ్‌సైట్‌లో..

# ఉప ఎన్నికలు ప్లీజ్



మీ నియోజకవర్గం అభివృద్ధి చెందాలా...? మీ నియోజకవర్గంలో పెన్షన్లు మంజూరు కావాలా...? రోడ్లు అద్దంలా మెరవాలనుందా...? వేల కోట్ల నిధులు మీ ఒక్క నియోజకవర్గంకే కావాలా....? సింపుల్ మీ దగ్గర ఉప ఎన్నిక రావాలని కోరుకోవటమే.

https://tolivelugu.com/ - వివరాలు వెబ్‌సైట్‌లో..

# దళిత బంధూ!

## ఈ దగా తేల్చు ముందు!



**హైదరాబాద్ ప్రతినిధి, జులై 28(తొలి వెలుగు):**

దళితజాతి సముద్ధరణకు బయలుదేరిన ముఖ్యమంత్రి కేసీఆర్.. అందులోనూ ద్వంద్వ నీతినే పాటిస్తున్నారు.దళిత బంధుతో హుజురాబాదలో దళితులపై ఓట్ల వల విసిరిన ముఖ్యమంత్రి.. రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది దళిత విద్యార్థులు విలవిలలాడిపోతున్నా పట్టించుకోవడం లేదు. హుజురాబాద్‌లో దళిత బంధు పైలట్ ప్రాజెక్టు కోసం అవసరమైతే 3 వేల కోట్ల రూపాయలు ఖర్చుపెడతానని చెప్తున్న పెద్ద మనిషి..అంతే మొత్తంలోఅవసరమైనఫీజురీఎంబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించకుండా అదే దళిత విద్యార్థులఉసురుపోసు కుంటున్నారు.

https://tolivelugu.com/ - వివరాలు వెబ్‌సైట్‌లో..

# కేసీఆర్‌కు షాక్!

- ఈసీకి ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ లేఖ
- హుజూరాబాద్ ఎన్నికయ్యే దాకా..
- దళితబంధు, పథకాలన్నీ ఆపేయాలి

**హైదరాబాద్, తొలి వెలుగు:**



హుజూరాబాద్ ఉప ఎన్నికకు ముందు దళిత బంధు పథకాన్ని తీసుకొచ్చారు సీఎం కేసీఆర్. ఇది ఎన్నికల స్టంటే అని ప్రతిపక్షాల విమర్శించినా..పథకాల తెచ్చేది ఓట్ల కోసమేగా అని డైరెక్ట్ గా ఓపెన్ అయ్యారాయన. అయితే కేసీఆర్ కు ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ షాకిచ్చింది. ఆ సంస్థ కార్యదర్శి పద్మనాభరెడ్డి కేంద్ర ఎన్నికల కమిషన్ కు లేఖ రాశారు. హుజూరాబాద్ ఉప ఎన్నిక పూర్తయ్యే వరకు దళిత బంధుతోపాటు ఇతర కార్యక్రమాలను ఆపాలని కోరారు.

https://tolivelugu.com/ - వివరాలు వెబ్‌సైట్‌లో..

# కాంగ్రెస్ గెలిచేసిందా?



**హైదరాబాద్ ప్రతినిధి, జులై 28(తొలి వెలుగు):**
పది రూపాయలిచ్చి అయినా మంచి స్నేహాన్ని కొనుక్కోవాలి.. 20 రూపాయిలు ఖర్చు పెట్టయినా చెడ్డ స్నేహితున్ని వదిలించుకోవాలని పెద్దలు చెబుతుంటారు. హుజురాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు అదే చేస్తోందన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఉప ఎన్నికలో డిపాజిట్ రాకపోయినా పరవాలేదు.. కానీ కోవర్టుగా మారిన కౌశిక్ రెడ్డి పార్టీ వీడటమే.. తాము ఇప్పటికే అక్కడ సాధించిన పెద్ద విజయంగా చెప్పుకుంటున్నాయి.

https://tolivelugu.com/ - వివరాలు వెబ్‌సైట్‌లో..

# తెలంగాణ సర్కార్ ఫెయిల్



**హైదరాబాద్ ప్రతినిధి, జులై 28(తొలి వెలుగు):**
రామప్ప గుడి విశిష్టతను చెప్పేందుకు భారత ఆర్కియాలజీ సర్వే టీం, డిపార్ట్మెంట్ ఆఫ్ తెలంగాణ హెరిటేజ్, కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ కలిసి ఓ బ్రీఫ్ నోట్ తయారు చేశాయి. కానీ ఆ నోట్ యూనెస్కో నిపుణులను మెప్పించలేకపోయింది.

- వివరాలు వెబ్‌సైట్‌లో..

# "కట్ట" కట్టుకుని నట్టేట ముంచారు

## కామన్ మ్యాన్ కలలతో రియల్ వ్యాపారం

- రూపాయి పెట్టుబడి లేదు..
- కానీ.. కోట్లు కుమ్మరించే సంకల్పం వారిది
- మధ్యతరగతి కుటుంబాలే టార్గెట్
- రియల్ ఎస్టేట్ రంగంలో నయా చీటింగ్
- కట్టుకథల బ్రదర్స్.. సొసైటీ లీలలు
- ఒక్క ఎకరంతో రూ.100 కోట్లు వసూలు








కొంగరకలన్ లో గుంట భూమి రూ.3 లక్షలని నమ్మించింది. పెద్ద పెద్ద ప్రాజెక్టులు మన చేతిలో ఉన్నాయని అరచేతిలో వైకుంఠం చూపించి.. అక్కడ వచ్చే ప్రాజెక్ట్‌లపై న్యూస్ పేపర్స్‌లో వచ్చిన కథనాలు, ఛానల్స్‌లో వచ్చిన క్లిపింగ్స్‌ని పెట్టుబడిగా మార్చుకుంది. సొసైటీ వెబ్ సైట్‌లో అదీ..ఇదీ అంటూ ఆశలు రేకెత్తించింది. ఒక్క సర్వే నెంబర్‌లో ఎకరం మాత్రమే కొనుగోలు చేసి 7 సర్వే నెంబర్లని పార్ట్‌గా చూపించి.. 25 ఎకరాల భూమి ఉన్నట్లు కలరింగ్ ఇచ్చింది. రూ.2 కోట్లతో కొనుగోలు చేసిన భూమితో సొసైటీ మాటున రూ.100 కోట్లకుపైనే నొక్కేసినట్లు ఈ కట్టుకథల బ్రదర్స్ బృందంపై అరోపణలు వచ్చాయి.

**హైదరాబాద్ ప్రతినిధి, జులై 28(తొలి వెలుగు):**

పదిమందితో కట్టకట్టి మ్యూచువల్ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటీ ఏర్పాటు చేశారు. పేరు ఎట్రాక్టివ్‌గా ఉండేందుకు హౌస్ బిల్డింగ్ అని యాడ్‌చేశారు. 2018 పదో నెలలో సర్టిఫికెట్ రాగానే అదేరోజున కొంగరకలన్‌లో తమ సిస్టర్ సంస్థ నుంచి 40 గుంటల భూమిని కొనుగోలు చేశారు. తెల్లవారే ఎలక్షన్స్‌కు వెళ్తున్నామని సొసైటీ అధికారులకు సమాచారం ఇచ్చారు. హుటాహుటిన అధికారులు వచ్చారు. అదే రోజున ఎలక్షన్స్ పెట్టారు. ఏకగ్రీవం అయింది. అధ్యక్షుడిగా తన సోదరుడిని.. ప్రధాన పోస్టుల్లో బంధుగణాన్ని నింపేసి దందా స్టార్ట్ చేసింది పెద్ద కాంతికిరణం. 2018 డిసెంబర్ 20 వరకు 205 మందికి ఎలాంటి లే అవుట్ లేకుండానే గుంటల వారీగా రియల్ దందా మొదలు పెట్టింది.

- వివరాలు వెబ్‌సైట్‌లో..